
# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కేతేపల్లి, నార్కట్‌పల్లి మండలాల్లో ఎన్నికల ప్రచారం

కేతేపల్లి, నవంబర్ 15 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటువేస్తే ప్రజలకు కరెంటు కష్టాలు తప్పవని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొత్తపేట, చెర్కుపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటువేయమని ఓటర్లను ఆయన కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం రైతులు రాత్రిపూట లాంథర్‌లు పట్టుకొని తిరిగేవారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో నేడు రైతుల కరెంటు కష్టాలు తీరాయని తెలిపారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత రూ.400 కు సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకంతో ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు, తెల్లరేషన్ కార్డుదారులకు ప్రతి ఇంటికి రూ.5 లక్షలతో కూడిన జీవిత బీమా అందనున్నట్లు పేర్కొన్నారు కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉంటున్న నియోజకవర్గాన్ని అలజడులు సృష్టించేందుకు ప్రత్యర్థి పార్టీల వారు ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అధిక



కేతేపల్లి : కొత్తపేటలో కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సంఖ్యలో భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. కోలాటాలతో మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ స్కీములను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనిఅన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలను కోరారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, మాజీ ఎంపీపీ బి.శ్రీనివాస్‌యాదవ్, కొత్తపేట సర్పంచ్, ఉపసర్పంచ్ బచ్చు జానకీరాములు, తండు రాములు గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ బంటు మహేందర్, నాయకులు శ్రీరామోజు వెంకన్నచారి, ఆర్.సైదులుగౌడ్, పి.సైదులు, డి.సునీత, డి.సుధాకర్, వి.యాదగిరి, వి.సత్యనారాయణ, జె.యాదగిరి, పాల్గొన్నారు.



కొత్తపేటలో ఎన్నికల ప్రచారానికి భారీగా హాజరైన మహిళలు

### సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

నార్కట్‌పల్లి: సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని దాసరిగూడెం, చెర్వుగట్టు, ఏపీ లింగోటం గ్రామాల్లో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వందేనని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మితే మోసపోతామన్నారు. మీ ప్రాంతం వాడిని కాబట్టి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మరో మూడు నెలల్లో నార్కట్‌పల్లి సుందరంగా తయారవుతుందన్నారు.

### చిరుమర్తికి జన నీరాజనం

బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ప్రచార యాత్రకు మండలంలోని గ్రామాల ప్రజలు జన నీరాజనం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి హారతులతో స్వాగతం పలికారు. గ్రామాల్లో కోలాటాలు నృత్యాలతో పటాకులు కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు.



నకిరేకల్: సీఎం సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అన్ని ఏర్పాట్లు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, నవంబర్ 15 : ఈ నెల 20న నకిరేకల్ పట్టణంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని మూసీరోడ్డులో సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కన నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, పలు రకాల వసతులు కల్పించేందుకు ఏర్పాటు చకచకా చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంటజిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, సీఐలు రాజశేఖర్, రాఘవరావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి

- జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్

నకిరేకల్, నవంబర్ 15: బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఆశీర్వదించి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్ ప్రజలను కోరారు. నకిరేకల్ మండలం వల్లభాపురంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట గ్రామశాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాద లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీనివాస్, మొరుసు శ్రీనివాస్, కాడింగు సైదులు, జోగు వెంకన్న, భూపతి సైదులు, తిరుపారి లింగస్వామి ఉన్నారు.



నకిరేకల్: వల్లభాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్

## కాంగ్రెస్‌పార్టీకి షాక్

- ఇంద్రపాలనగరంలో ముగ్గురు వార్డు సభ్యులు, 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక

రామన్నపేట, నవంబర్15: బీఆర్ఎస్‌లో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ వార్డు సభ్యులు బోదాసు పెద్దిరాజు, ఈర్లపల్లి రజితా రమేశ్, మండల అనిత జానయ్యతో కలిసి మరో 50 మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ చేరారు. వీరికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీల ఆధ్వర్యంలో పాత కొత్త తేడాలేకుండా గడపగడపకూ వెళ్లి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, నాయకులు కాటేపల్లి యాదయ్య, మంటి లింగస్వామి, బోదాసు ఎల్లయ్య మంటి రమేశ్, నల్ల భాస్కర్, చిన్నపాక సురేశ్ పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : జడ్పీటీసీ బలరాములు

కట్టంగూర్, నవంబర్ 15 : బీఆర్ఎస్‌తోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. కట్టంగూర్‌లోని ఇందిరమ్మ, అంబేద్కర్‌నగర్, పద్మశాలి, శ్రీరామనగర్ కాలనీలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఊడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, కట్టంగూర్ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్యగౌడ్, వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, నాయకులు మేకల రమేశ్, అంతటి శ్రీనివాస్, అంతటి నగేశ్, ప్రవీణ్, మేడి శివ, మల్లెబోయిన గోపి, పులిగిల్ల వెంకన్న, రామకృష్ణ, సైదులు, మల్లేశ్ పాల్గొన్నారు.



కట్టంగూర్ శ్రీరామనగర్ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ బలరాములు

## ఎమ్మెల్యే చిరుమర్తి గెలుపును కోరుతూ ప్రచారం

చిట్యాల, నవంబర్ 15 : నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించాలని కోరుతూ పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మండలకేంద్రంలోని 12వ వార్డులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే చిరుమర్తినే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మారగోని రమేశ్, జిట్ట శేఖర్, బొలుగూరి సైదులు, గఫార్ ఖాన్, సాగర్ల పవన్, ఆవుల ఆనంద్, సుంచు సైదులు, సుంచు శ్రీను, అశోక్‌రెడ్డి, జిట్ట దశరథ పాల్గొన్నారు.



రామన్నపేట : బోగారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అంతటి రమేశ్‌గౌడ్, నాయకులు

### రామన్నపేటలో..

రామన్నపేట :మండలంలోని బోగారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు అంతటి రమేశ్‌గౌడ్ మాట్లా డుతూ. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను ఢిల్లీ పార్టీ చేతుల్లో పెట్టి ఆగం చేయొద్దన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధికి తోడ్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు పలుకాలన్నారు. గ్రామంలో కోటి రూపాయలకు పైగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం వివిధపార్టీలకు చెందిన నాయకులు నేరటి సురేశ్, కూనూరు గోపాల్, తెల్పూరి నగేశ్, చెరుకు శ్రీనివాస్‌లను ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమారమేశ్, ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు గు ర్రం వెంకటరమణ, కూనూరు శ్రీనివాస్, అంతటి మల్లేశం, గోగు వెంకట్‌రమణ, గుజ్జ గణేశ్, మేడి వినోద యాదయ్య, కడారి మల్లేశం పాల్గొన్నారు.